గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

గూడూరు: గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జాతీయ పంచాయతీరాజ్ అవార్డులకు ఎంపికైన మండలంలోని 12 జీపీల సర్పంచ్‌లకు, కార్యదర్శులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, అవార్డు పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారాణి, ఎంపీపీ బానోతు సుజాత, ప్రత్యేక అధికారి ఎర్రయ్య, సర్పంచ్‌లు నూనావత్ రమేష్, ముక్కా లక్ష్మణ్‌రావు, ఈసం సంధ్య, లావుడ్య సునీత, వాంకుడోతు మౌనిక, కట్ల భవాని, ధరంసోతు పూజ, బానోతు రాధ, భూక్య అరుణ, సంగెం అరుణ, గుగులోతు తులసీరాం, సపావట్ రాజుతోపాటు జెడ్పీ కో ఆప్షన్ ఎండి. ఖాసీం, తహసీల్దార్ అశోక్‌కుమార్, సూపరింటెండెంట్ కరణ్‌సింగ్ పాల్గొన్నారు.


గూడూరు: అవార్డులు అందుకున్న సర్పంచ్‌లతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్


కురవి: అవార్డులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

కేసీఆర్ ఆలోచనతోనే పల్లెలు ఆహ్లాదకరం: ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి: సీఎం కేసీఆర్ కృషితోనే పల్లెలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని, కేసీఆర్ ఆలోచనతోనే పల్లెలు ఆహ్లాదకరంగా ఉన్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీరోలు, కురవి, డోర్నకల్ మండలాల్లోని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీటీసీలకు అవార్డులను ప్రదానం చేశారు. తొమ్మిది అంశాల్లో ఎంపిక చేసిన జీపీలకు అవార్డులను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో 20 గ్రామ పంచాయతీలను ఎంపిక చేస్తే అందులో 19జీపీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి ఉండడం గర్వకారణమన్నారు. అనంతరం జీఓ 58, 59లో ఎంపికైన పేదలకు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఓ ధన్‌సింగ్, కురవి, డోర్నకల్ ఎంపీపీలు గుగులోత్ పద్మావతిరవినాయక్, డీఎస్ బాలునాయక్, డోర్నకల్ జెడ్పీటీసీ కమల, ఎంపీడీఓలు సరస్వతీ, అపర్ణ, తహసీల్దార్‌లు విజయ్‌కుమార్, ఇమ్మానీయేల్, ఎంపీఓలు మున్వర్‌బేగ్, రఘుపతిరెడ్డి, ఆర్‌బీఎస్ కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, ఆత్మ చైర్మన్ తోటలాలయ్య పాల్గొన్నారు.

సర్పంచ్ భర్తకు అవార్డు ప్రదానం..!

కురవి: రిజర్వేషన్ల పుణ్యమా అని అనేక గ్రామాల్లో మహిళలు సర్పంచ్‌లుగా పనిచేస్తున్నారు. అయితే ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన మహిళా సర్పంచ్‌కు బదులు ఆమె భర్తకు అవార్డు ప్రదానం చేశారు. మండల కేంద్రంలోని నారాయణపురం సర్పంచ్ అల్లూరి విజయ. ఆమెకు ఉత్తమ సర్పంచ్ అవార్డును ఇవ్వాల్సి ఉంది. అయితే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ విజయ హాజరుకాలేదు. ఆమెకు బదులు ఆమె భర్త వాసురాజు హాజరై ఆమెకు వచ్చిన అవార్డును సభలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ చేతులమీదుగా అందుకుని ఆశ్చర్యానికి గురిచేశాడు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

గూడూరు: రాబోయో ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు బార్డర్‌లో సైనికుల్లా పనిచేసి తన గెలుపును కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని, సీఎం కేసీఆర్‌కు మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మట్టెవాడ శివారు ఫారెస్టులో శనివారం 12గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక పార్టీ నేత రాహుల్‌గాంధీని ఇబ్బందిపెడుతుందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి నూకలు లేకుండా చేయాలని, అందుకోసం సీఎం కేసీఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గడగడపకు వెళ్లి పార్టీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సుజాత, జెడ్పీ కో ఆప్షన్ ఎండి. ఖాసీం, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, ఎంపీటీసీలు బోడ కిషన్, ఈసం ప్రసన్నకుమారి, సర్పంచ్‌లు ఈసం సంధ్య, జ్యోతి, ముక్కా లక్ష్మణ్‌రావు, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌యాదవ్, రేగ వెంకటేశ్వర్లు, వాంకుడోతు కతార్‌సింగ్, జలగం సంపత్‌రావు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని, దుర్గేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

రాహుల్‌పై వేటు అప్రజాస్వామికం


బయ్యారం: మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్


తొర్రూరు: మాట్లాడుతున్న సోమేశ్వర్‌రావు

తొర్రూరు: రాహుల్‌గాంధీపై అనర్హతా వేటు అప్రజాస్వామికమని టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, నాయకులు సుదర్శన్, అచ్చిరెడ్డి, సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోదీ డైరెక్షన్‌లోనే రాహుల్‌కు శిక్ష

బయ్యారం: ప్రశ్నించేగొంతుకలపై ఉక్కుపాదం మోపాలనే ప్రధాని నరేంద్రమోదీ డైరెక్షన్‌లోనే కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి సూరత్‌కోర్టు శిక్షను విధించిందని పార్టీ ఆదివాసీ విభాగం జాతీయ నాయకులు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆరోపించారు. శనివారం బయ్యారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు వీరన్న, సత్తిరెడ్డి, సీతారాంరెడ్డి, రామునాయక్, శ్రీను, రాంకోటి, రవినాయక్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

డోర్నకల్: ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీ తీరుపై పోరును ఉధృతం చేస్తామని పార్టీ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాసం శేఖర్, కరుణాకర్‌రెడ్డి, కాలా సుమేర్‌చంద్‌జైన్, వెంకన్న, భీమానాయక్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

గార్ల: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేసిన బీజేపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శనివారం గార్ల నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, ఎంపీటీసీలు ఎం.వెంకటలాల్, సుజాత రామారావు, శంషాద్‌బేగం, జవహార్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

గంగారం: మండల కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, వైస్‌ఎంపీపీ, ముడిగ వీరభద్రపోతయ్య, మండల ప్రధాన కార్యదర్శి కమలహాసన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సారయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కేసముద్రం: రాహుల్‌గాంధీ లోకసభ సభ్యత్వానికి అనర్హత వేటువేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీనాయక్, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న, ఎండి.అయూబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాలికల ఆత్మరక్షణకు కరాటే



దంతాలపల్లి: అమ్మాయిల ఆత్మరక్షణకే పాఠశాలలలో కరాటే శిక్షణ నిర్వహిస్తున్నట్లు జిల్లా పరీక్షల విభాగం అధికారి మందుల శ్రీరాములు అన్నారు. 10తరగతి వార్షిక పరీక్షలకు సీసీ కెమెరాల పంపిణీలో భాగంగా శనివారం మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో జరుగుతున్న కరాటే శిక్షణను ఆయన పరిశీలించాడు. అలాగే త్వరలో నిర్వహించబోయే పరీక్షల నిర్వహణ కోసం పాఠశాలకు 2 సీసీ కెమెరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనువాస్, కరాటే మాస్టర్ క్రాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను వంచిస్తున్న ప్రభుత్వం

తొర్రూరు: ఉద్యోగ ప్రకటనల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను వంచిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన నిరుద్యోగ మహాధర్నా కార్యక్రమానికి శనివారం తొర్రూరు నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, కౌన్సిలర్ కొలుపుల శంకర్, నాయకులు కుమార్, రాయపురం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్



తొర్రూరు: ఆటోలో పోగొట్టుకున్న విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ప్రయాణికుడికి అందించి ఆటో డ్రైవర్ మానవత్వం చాటుకున్నాడు. శనివారం ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అమ్మాపురం క్వారీ సూపర్ వైజర్ అశోక్ వ్యక్తిగత పని నిమిత్తం ఆటోలో తొర్రూరుకు వెళ్లాడు. ఆటో దిగిన సమయంలో రూ.30వేల విలువ చేసే స్మార్ట్ ఫోన్‌ను మర్చిపోయాడు. సదరు విషయం ఆటో డ్రైవర్ ఉపేందర్ కానిస్టేబుల్ సాయికృష్ణకు తెలియపర్చి పోలీస్ స్టేషన్‌లో అందించాడు. ఎస్సై గండ్రాతి సతీష్ సమక్షంలో ఆటో డ్రైవర్ ప్రయాణికుడికి స్మార్ట్‌ఫోన్ అందజేశాడు.

మట్టి అక్రమ దందా..!



దంతాలపల్లి: మండలకేంద్రంలో కొన్ని రోజులుగా చెరువు శిఖం భూముల్లో అక్రమ మట్టిదందా అడ్డు, అదుపు లేకుండా కొనసాగుతుంది. ప్రభుత్వ కార్యక్రమాల పనుల పేర్లు చెప్పకుంటు అనుమతులు లేకుండా మట్టి తరలించి గ్రామాలలో పోస్తున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. చెరువు శిఖం భూముల్లో లోతుగా మట్టితీయడం వలన ప్రజలకు, మూగజీవాలకు ప్రమాదాలు కలిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందా చేసే వారిపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

పెద్దవంగర: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని బావోజీ తండాలో జీపీ కార్యాలయం వద్ద బానోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐలయ్య పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హత్యానాయక్‌కు మంత్రి దయాకర్‌రావు సాకారంతో రూ.1.50 లక్షల మంజూరు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సెల్ ప్రధాన కార్యదర్శి బానోతు గోపాల్, ఉప సర్పంచ్ విజయ, నాయకులు పాల్గొన్నారు.

ధర్మ రక్షణకు శ్రీమన్నారాయణుడి కృషి

మహబూబాబాద్ రూరల్: మానవాళి మనుగడకు, ధర్మ రక్షణకు శ్రీ మహావిష్ణువు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారని ప్రముఖ ప్రవచకుడు నోరి కోదండరాం అన్నారు. మానుకోట శ్రీ రామ ఆలయంలో జరుగుతున్న 65వ శ్రీ సీతారామ కల్యాణ వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ప్రవచకుడు నోరి కోదండరాం శ్రీ విష్ణు వైభవం విష్ణు తత్వము ప్రవచనాన్ని భక్తులకు అందించారు.

సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరుయాత్ర

గార్ల: తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ప్రజాపోరు యాత్ర కన్వీనర్ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ ప్రజాపోరుయాత్ర గార్లకు చేరుకుంది. పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయసారథి, శ్రీనివాసరావు, భిక్షపతి, వెంకన్న, శ్రావణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: కేంద్ర ప్రభుత్వ హామీల అమలు కోసం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర పేరిట చేపట్టిన పాదయాత్ర శనివారం డోర్నకల్‌కు చేరుకుంది. గాంధీ సెంటర్‌లో సీపీఐ నాయకుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, విజయసారథి, నల్లు సుధాకర్‌రెడ్డి, తదితరులు ప్రసంగించారు.


గార్ల చేరుకున్న ప్రజాపోరుయాత్ర

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకం కావాలి

● సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

నెహ్రూసెంటర్: దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా ఏకం కావాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశం అల్వాల వీరన్న అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ.. తొమ్మిదేండ్ల బీజేపీ పాలన నాటి బ్రిటీష్ నియంతృత్వ పాలనమాదిరిగా పునరావృతం అవుతుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి బీజేపీని ఓడించాలన్నారు. ఈ ల 29న హైదరాబాద్‌లో జనచైతన్య యాత్ర ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు శెట్టి వెంకన్న, సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, వెంకన్న, రాజన్న, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగయ్య

'స్వచ్ఛ సర్వేక్షన్'కు సహకరించాలి


ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ ప్రసన్నరాణి

మహబూబాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లను ప్రజలు ఉపయోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ టి.ప్రసన్నరాణి కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో పబ్లిక్ టాయిలెట్ల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ ప్రసన్నరాణి మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలకు ప్రజలు అన్నివిధాలా సహకరించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీహరి, పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి, జహీరా, ఉమ, ఆర్పీ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తొర్రూరు రూరల్: గర్భిణీలు, బాలింత మహిళలు పౌష్టికాహారాన్ని స్వీకరిస్తేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటామని సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో పోషక వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డొనక ఉప్పలయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గౌసియా, ఏఎన్‌ఎంలు కమల, శారద, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

కేసముద్రం: చిరుధాన్యాలతో చేసిన ఆహారం తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో డెబోరా అన్నారు. శనివారం మండలంలోని బోడ మంచ్యాతండా జీపీలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దుర్గా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తి

మరిపెడ రూరల్: మండలంలోని నీలికుర్తి సెక్టార్ లోని నేతవత్ తండా, భజనతండా అంగన్‌వాడీ కేంద్రాలలోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శిశు మాసోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాసరావు, సర్పంచ్ కమిలిలాలునాయక్, కొండయ్య పాల్గొన్నారు.

డోర్నకల్: మానుకోట మహిళా శిశు మహోత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లెనిన్‌కుమార్ సీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాజుతండా, పూసలతండా–2 అంగన్‌వాడీ కేంద్రాల్లో మహోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ నీరజారాణి పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్

గార్ల: మండలంలోని రాజుతండా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ మంజుల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోపమ్మ, ఏఎన్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దంతాలపల్లి: చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని ఎంపీపీ ఒలాద్రి ఉమా అన్నారు. మండలంలోని వేములపల్లి గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన శిశు మాసోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

మరిపెడ రూరల్: మండలంలోని గిరిపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులకు శనివారం ఆయుష్ న్యూట్రిషన్ కిట్లు, రాగి లడ్డూలు పంపిణీ చేశారు. అనంతరం విద్యాలయ ప్రిన్సిపాల్ సీహెచ్ మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైద్యాధికారి విజయేందర్ మాట్లాడుతూ శారీరక దారుడ్యాన్ని, మానసిక ప్రశాంతతను కలిగించే ఆయుర్వేదం, యోగా విధానాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజు, ఫార్మసిస్ట్ రమేష్, ప్రిన్సిపాల్ సీహెచ్ మాధవి, వైద్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్యుడు

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్: హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు సాధనే లక్ష్యంగా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని ఏఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాగన్న, శ్రీనివాస్, మల్లయ్య, వెంకన్న, మోహన్, రవి పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని తక్షశిల హైస్కూల్‌లో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కే.భోలేషావళి ఈ నెల 17న రాజస్థాన్ జైపూర్‌లో నిర్వహించిన స్మాష్ రాకెట్ సీనియర్ విభాగంలో జరిగిన క్రీడల్లో జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించగా శనివారం పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.దామోదర్‌రెడ్డి, చైర్మన్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నర్సింహులపేట: మండలంలోని పడమటిగూడెం గ్రామంలో రూ.7.5లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను శనివారం సర్పంచ్ జోన్నలగడ్డ యాదలక్ష్మి ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు మధు, పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

డోర్నకల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన కత్తెరసాల విద్యాసాగర్‌ను శనివారం మున్సిపాలిటీ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. విద్యాసాగర్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం విద్యాసాగర్, కౌన్సిలర్లు అశోక్, జనార్దన్, హేమచంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

తొర్రూరు: ధర్మశ్రీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా సామగ్రి, వాటర్ బాటిళ్లు అందించారు. స్థానిక వ్యాపారి చలువాది సత్యనారాయణ, అనుపమ దంపతుల సహకారంతో పంపిణీ చేశారు.

డోర్నకల్: కస్తూర్బా పాఠశాలలో శనివారం పదో తరగతి బాలికలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎస్‌కె మున్నీ, క్లబ్ అధ్యక్షుడు పాటి రమేష్, క్లబ్ ప్రతినిధులు కనకరాజ్, కందుల నరేష్, యశోధర్‌జైన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెంలో స్వచ్ఛభారత్ గ్రామీణ పేజ్–2లో భాగంగా స్వచ్ఛ భారత్ జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, శ్రావన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని వివరించారు. ఎంపీఓ సోమ్‌లాల్, సర్పంచ్ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేత

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌ను ఇటీవల కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన బాధ్యులు, మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్‌గా శుక్రవారం నూతన బాధ్యతలు తీసుకున్న ఎ.రాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

క్షీరాభిషేకం

మహబూబాబాద్: జిల్లా సెర్ప్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ బొమ్మతో ఉన్న ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కేసముద్రం ఎస్సైగా తిరుపతి



కేసముద్రం: కేసముద్రం ఎస్సైగా తిరుపతి నియామకమైనట్లుగా శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ సెకండ్ ఎస్సైగా తిరుపతి పనిచేశారు. కాగా ఎస్సైగా పని చేసిన రమేష్‌బాబు, జిల్లా ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ అయినట్లు సమాచారం.

గూడూరు ఎస్సై బదిలీ

గూడూరు: గూడూరు ఎస్సై బి.సతీష్‌గౌడ్ శనివారం బదిలీ అయ్యారు. ఈమేరకు ఎస్పీ కార్యాలయం నుంచి తనకు బదిలీ ఉత్తర్వులు అందాయని, తన విధులు ఎస్పీ కార్యాలయానికి అటాచ్ అయినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు.

పది రోజులకే బదిలీ..

నెల్లికుదురు: నెల్లికుదురు ఎస్సై బానోతు రాణాప్రతాప్ పది రోజులకే బదిలీపై గూడూరుకు వెళ్లాడు. మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై కె.క్రాంతి కిరణ్ నెల్లికుదురుకు బదిలీపై వచ్చారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

గార్ల: మండలంలో వీధి కుక్కలను నియంత్రించేందుకు పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సురేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధ్వంసమైన పంటల పరిశీలన

మరిపెడ రూరల్ /దంతాలపల్లి: ఇటీవల వడగళ్ల వానలతో దెబ్బతిన్న మొక్క జొన్న పంటలను ఆయా వ్యవసాయ అధికారులు పరిశీలించారు. నివేధికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో మరిపెడ ఏడీఏ శోభన్‌బాబు, ఏఓ వీరసింగ్, దంతాలపల్లి వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష, సందీప్, దీక్షిత్ పాల్గొన్నారు.

తాళ్లపూసపల్లిలో భూవివాదం

కేసముద్రం: క్రీడాప్రాంగణానికి గాను ప్రభుత్వ స్థలంగా గుర్తించిన అధికారులు అట్టి స్థలంలో హద్దులు నిర్ణయిస్తుండగా, ఇది తమ భూమి అంటూ ఓ రైతు, కుటుంబ సభ్యులు అడ్డుకునేందుకు యత్నించిన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. అనంతరం పోలీస్ బందోబస్తు నడుమ 2 ఎకరాల స్థలంలో హద్దురాళ్లను ఏర్పాటు చేసి, హక్కుపత్రాలను పంచాయితీ కార్యదర్శికి హక్కుపత్రాలను అప్పగించినట్లు తహసీల్దార్ ఫరీద్ తెలిపారు.

యూఎస్‌ఏ ఎండీఆర్‌టీ మీట్‌కు రాజ్‌కుమార్



తొర్రూరు: ఎల్‌ఐసీలో గణనీయంగా ఖాతాదారులను పెంచిన తొర్రూరు నివాసి, ఎల్ఐసీ ఏజెంట్ ఊడుగుల రాజ్‌కుమార్‌కు యూఎస్‌ఏ ఎండీఆర్‌టీ మీట్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. ఎల్ఐసీలో ఆయన 38 లక్షల ప్రీమియంలకు చేరుకున్నాడు.

జాగ్రత్తలతోనే ఆరోగ్యం

గూడూరు: ఆశ్రమ పాఠశాలల్లో ఉండే బాలికలు నిత్యం తీసుకునే జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని హోమియో డాక్టర్ ఆర్.రజిత అన్నారు. మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్, బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం స్వరూప, వసంత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కేసముద్రం: పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండా జీపీలో చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఖిలావత్ లక్‌పతి(45) అనే వ్యక్తి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మద్యం ఎందుకు తాగుతున్నావంటూ భార్య విజయ శుక్రవారం మందలించడంతో, మనస్థాపానికి గురైన అతడు పురుగులమందు తాగాడు. దీంతో అతన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. శనివారం మృతుడి తండ్రి లచ్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో 3 మేకలు మృతి

కేసముద్రం: కుక్కల దాడిలో మూడు మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని సబ్‌స్టేషన్ తండా జీపీలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన గుగులోతు వీరన్న, పద్మ దంపతులు తమ ఇంటి ఆవరణంలో ఎప్పటిలాగే మేకలను కట్టేసి, పని నిమిత్తం పంట చేను వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ఇంట్లోకి చొరబడిన వీధి కుక్కలు మేకలపై దాడి చేశాయి. వీరన్న పిల్లలు కుక్కలు తరిమే ప్రయత్నం చేశారు. దాడిలో మూడు మేకలు మృతిచెందగా, మరో మేక తీవ్రంగా గాయపడింది.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

గార్ల: అదనపు కట్నం తీసుకురావాలంటూ ఓ వివాహితను వేదిస్తున్న భర్త, భర్త అన్న వదిన, ఆడబిడ్డలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శనివారం తెలిపారు. వివరాలిలావున్నాయి. గార్ల మండలం కొత్తతండాకు చెందిన వాంకుడోత్ మౌనికకు, సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం పుతానితండాకు చెందిన వాంకుడోత్ గణేష్‌తో 2014 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్నేళ్ల పాటు వీరి సంసార జీవితం సజావుగానే కొనసాగింది. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం. కాగా గత 2 ఏళ్ల నుంచి మౌనికను అదనపు కట్నం తెమ్మంటూ భర్త గణేషతో పాటు, అతని అన్న వదినలు, ముగ్గురు ఆడబిడ్డలు తరచూ వేదిస్తూ చిత్రహింసలకు గురిచేస్తుండటంతో, వీరి వేధింపులు భరించలేక పిల్లలను తీసుకొని పుట్టింటికి వచ్చి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు ఎస్సై భర్త, భర్త అన్న వదిన, ఆడబిడ్డలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తిని పోలీసులకు అప్పగింత

నెల్లికుదురు: మండల కేంద్రంలో శనివారం రాత్రి అనుమానాస్పదంగా సంచరిస్తు దురుసుగా ప్రవర్తిస్తున్న ఓ వ్యక్తిని గ్రామస్తులు పట్టుకుని కట్టేశారు. కర్రతో ప్రజలపైకి దాడి చేసే విధంగా ప్రయత్నిస్తుంటే విద్యుత్ స్తంభానికి కట్టేసినట్లు తెలిపారు. పోలీసులు వచ్చి వివరాలను తెలుసుకునే క్రమంలో బిహార్ నుంచి నాతోపాటు 15మంది వచ్చినట్లు అతని భాషలో తెలిపాడు. అతడిని పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.